ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 10 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:19

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి


**- ఎస్సై జగదీశ్వర్**



**చిగురుమామిడి / సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి,**
ఈ నెల 12వ తేదీ న కరీంనగర్ లో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసు కోవాలని చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ అన్నారు.

మిగతా 2 లో

# సాతారం పబ్లిక్ స్కూల్‌కు రూ.12 కోట్ల మంజూరు






**- విద్యాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం**
**- నిధుల మంజూరుకు సీఎం రేవంత్‌రెడ్డికి జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు- పాఠశాల అభివృద్ధితో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల, సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి**
కోరుట్ల నియోజకవర్గంలోని సాతారం గ్రామ విద్యార్థులకు శుభవార్త మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.12 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. పాఠశాలను అన్ని ఆధునిక వసతులతో అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హైదరాబాద్ నుంచి ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. స్థానిక పత్రికా విలేకరులతో టెలిఫోన్‌లో మాట్లాడిన ఆయన, కోరుట్ల నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.

మిగతా 2 లో

# కేసీఆర్ దళితులకు క్షమాపణ చెప్పాలి

**- కాంగ్రెస్ నాయకుల డిమాండ్**



**జగిత్యాలరూరల్, సెప్టెంబర్9(ప్రజాజ్యోతి):**
కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద దళిత నాయకులు డప్పులతో నిరసన తెలిపిన అనంతరం, ఆ ప్రదేశాన్ని బీఆర్ఎస్ నాయకులు పాలు, పసుపు నీటితో శుద్ధి చేయడం ముమ్మాటికీ కుల వివక్షేనని ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ దుమాల రాజ్ కుమార్ మండిపడ్డారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేసీఆర్ దళితులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

- మిగతా 2 లో

# సాతారం పబ్లిక్ స్కూల్‌కు రూ.12 కోట్ల మంజూరు

మొదటిపేజీ తరువాయి



### కృష్ణారావు కృషికి మరో ఫలితం

సాతారం పాఠశాలను పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.12 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల జువ్వాడి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.విద్య అనేది ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం అభివృద్ధికి పునాది అని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా పట్టణ ప్రాంతాల్లో లభించే స్థాయి విద్యా సౌకర్యాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని కృష్ణారావు అన్నారు.

### సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

కోరుట్ల నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డికి జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలను ఆధునికంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు. సాతారం పాఠశాలకు రూ.12 కోట్ల నిధులు మంజూరు చేయడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు మరింత మెరుగైన భవిష్యత్తుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు.

### అన్ని హంగులతో పాఠశాల అభివృద్ధి

మంజూరైన నిధులతో సాతారం పాఠశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆధునిక విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతామని జువ్వాడి కృష్ణారావు తెలిపారు. అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం, నాణ్యమైన విద్య అందించేలా పాఠశాలను అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

### విద్యార్థుల భవిష్యత్తు మారుతుంది

పాఠశాల అభివృద్ధి పనులు పూర్తయి పబ్లిక్ స్కూల్‌గా అందుబాటులోకి వస్తే సాతారం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని కృష్ణారావు అన్నారు.ఆధునిక సౌకర్యాలతో కూడిన పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటే వారి విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మరింత అభివృద్ధి చెందేందుకు ఈ పాఠశాల కీలక వేదికగా నిలుస్తుందని జువ్వాడి కృష్ణారావు ఆశాభావం వ్యక్తం చేశారు.

### గ్రామీణ విద్యకు ప్రభుత్వం ప్రోత్సాహం

సాతారం పాఠశాలకు రూ.12 కోట్ల నిధులు మంజూరు కావడం గ్రామీణ విద్యారంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సాతారం పాఠశాల అభివృద్ధి పూర్తయిన అనంతరం ఈ ప్రాంతంలో విద్యా వాతావరణం మరింత మెరుగుపడి, ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

మొదటిపేజీ తరువాయి

పంతాలు, పట్టింపులకు పోకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవసరం కొద్దో ఆవేశం కొద్దో పెట్టుకున్న కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అదాలత్‌లో పాత కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి పంపకాలు, భార్యాభర్తల పంచాయితీలు, బ్యాంకు రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు, కొట్లాటలు, రోడ్డు ప్రమాదాల కేసులు, పేకాట, ఎక్సైజ్ కేసులు, దొంగతనం కేసులు కూడా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చన్నారు.పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కోసం రాజీ మార్గం ఉత్తమమైనదని, సమస్యలు పరిష్కారాల దిశగా ఆలోచన చేయాలని ఎస్సై జగదీశ్వర్ సూచించారు.






# కేసీఆర్ దళితులకు క్షమాపణ చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

అలాగే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధు, నవీన్ రెడ్డిలను పార్టీ నుంచి సస్పెండ్ చేయడాన్ని హర్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బొల్లారపు గిరిధర్, మద్దెల నారాయణ, దాసరి సతీష్, భూమేష్, కంటే అంజయ్య, కోలేపాక మల్లేష్, కడమండ కమలాకర్, కొంగర పవన్, తడగొండ లక్ష్మణ్, మేక పవన్, గజ్జెల రాజు, నక్క అశోక్, దుమాల కిషోర్, సుద్దాల గంగాధర్, సంపత్ కుమార్, కట్కూరి సురేష్, గిద్దె శంకర్, బాపూరావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా సీఎం సహాయనిధి

- చీకోడ్‌లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ముస్తాబాద్, సెప్టెంబర్ 9: (ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండల్ చీకోడ్ గ్రామంలో ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. చీకోడ్ గ్రామంలో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే ఇంచార్జి కేకే మహేందర్ అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కొప్పు రమేష్, ఉపసర్పంచ్ అస రంజిత్, పార్టీ నాయకులు ఊరడి ప్రశాంత్, కరెడ్ల యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్.. సరిపడా యూరియా అందించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ముస్తాబాద్ బీఆర్ఎస్ నాయకులు

**ముస్తాబాద్, సెప్టెంబర్ 9:(ప్రజా జ్యోతి):**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించామని వారు తెలిపారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనీసం 7 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. ఒకవైపు వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పొలాలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలు ప్రస్తుతం కీలక దశలో ఉన్నందున సాగునీటి అవసరం మరింత పెరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు ప్రస్తుతం యూరియా కొరత తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. పంటలకు అవసరమైన సమయంలో యూరియా అందక రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకుని రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, అవసరానికి సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు చెవుల మల్లేశం, రైతు నాయకులు తాళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: మున్సిపల్ చైర్మన్

- వేములవాడలోని 3, 4, 15, 18, 27 వార్డుల్లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**వేములవాడ,సెప్టెంబర్,09:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ పరిధిలోని 3, 4, 15, 18, 27 వార్డుల్లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. స్థానిక కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులతో కలిసి ఆయా వార్డుల్లో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు మంజూరైన ఇండ్ల స్థలాల వద్ద పూజలు నిర్వహించి, నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పేద కుటుంబాలకు ఆర్థిక కొరత లేకుండా చూసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమచేస్తూ, వారు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో నివసించేలా పాలకులు సంక్షేమ బాటలో పయనిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషితో పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని చైర్మన్ కొనియాడారు. పట్టణంలో తొలి విడత కింద మంజూరైన గృహాల్లో అత్యధిక శాతం ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకొని, లబ్ధిదారులు అత్యంత సంతోషంగా గృహప్రవేశాలు కూడా చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనులు అనుకున్న సమయానికి వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు నూతనంగా 3, 4, 15, 18, 27 వార్డుల్లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా న్యాయం జరుగుతుందని, ఇంటి నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక వార్డు కౌన్సిలర్లు గుడిసె సంతోష కరుణాకర్, కొండ రాజశేఖర్, తోట రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంఘ స్వామి యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, లబ్ధిదారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాల్లో డిజె లపై నిషేధం - ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- డీజే ఓనర్లు, ఆపరేటర్లను బైండోవర్ చేసిన ఎస్సై బి రామ్మోహన్

**కోనరావుపేట,సెప్టెంబర్.09 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఎస్సై బి రామ్మోహన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని డీజే ఓనర్లు, ఆపరేటర్లను ముందస్తుగా బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఉత్సవాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేసి వినియోగించరాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు వినియోగించినా లేదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు కారణమైనా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.



# జీవితమే ఉద్యమంగా.. ఉద్యమమే ఊపిరిగా బతికిన మహా మనిషి... కాళోజి

## – పెన్నుని గన్నులా వాడి, అన్యాయాలను ప్రశ్నించిన ప్రజాకవి,ధిక్కార స్వరం... కాళోజి

### – విక్కుర్తి లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు

**వేములవాడ,సెప్టెంబర్,09:ప్రజాజ్యోతి.**

జీవితమే ఉద్యమంగా.. ఉద్యమమే ఊపిరిగా బతికిన మహా మనిషి ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112 వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ," నిజాన్ని నిర్భయంగా మాట్లాడిన ధిక్కారస్వరం కాళోజీదని, తన జీవిత కాలాన్ని తెలంగాణ కోసం, సమాజం కోసం, ప్రజల కోసం అంకితం చేసిన మహనీయుడు కాళోజీ అని, అన్యాయాన్ని మౌనంగా చూస్తూ ఉండకుండా ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాడిన ఉద్యమజీవి కాళోజీ అని, తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసి తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని నింపారని, కాళోజి రచనలు సమకాలిన సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని, ఆయనలోని మానవతావాది, ఉద్యమకారుడు ,కవి అనే మూడు కోణాలను విడదీసి చూడలేమని, కాళోజీ జీవితమంతా ప్రజల పక్షాన నిలబడడానికే అంకితమైందని, తెలంగాణ సాధనలో, ప్రగతిలో కాళోజి స్ఫూర్తి ఇమిడి ఉందని, తెలంగాణ స్వాప్నికకు, ఆకాంక్షకు ఆరాధ్యుడు కాళోజీ అని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గళం ఆయనదని, నిత్యం ప్రజల కోసం పరితపించిన పౌరుషం, ప్రజా సమస్యలపై అక్షరం అనే ఆయుధంతో పోరాడిన మహా మేధావి కాళోజీ అని, పెన్నును గన్నులా వాడి అన్యాయాలను ప్రశ్నించిన ప్రజాకవి కాళోజీ అని, తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం యొక్క ప్రతిధ్వని గా కాళోజీ కొనియాడబడతాడని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా కలం, గళం ఎత్తిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మరియు వైతాళికుడు కాళోజి అని, కాళోజి సెప్టెంబర్ 9, 1914 లో కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలో జన్మించారని, స్వస్థలం వరంగల్ జిల్లా మడికొండ అని, అసలు పేరు రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజి అని, నిజాం నిరంకుశ పాలనకు, రాజాకార్ల అరాచకాలకు



వ్యతిరేకంగా పోరాడారని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'వందేమాతరం' ఉద్యమంలో పాల్గొని సస్పెన్షన్ కు గురి అయ్యారని, ఆర్య సమాజ్, ఆంధ్ర మహాసభ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొని అరెస్టయ్యారని, 1958 – 60 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి (ఎమ్మెల్సీ) సభ్యుడిగా సేవలు అందించారని, 'నా గొడవ' పేరుతో ఆయన రాసిన కవిత్వం తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిందని, 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి – అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి –అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అనే ఆయన ప్రసిద్ధ నినాదమని, 'పుట్టుక నీది, చావు నీది – బ్రతుకంతా దేశానిది' అని నిత్యం చాటి చెప్పిన మహనీయుడు కాళోజీ అని , 1992లో భారత దేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్, కాకతీయ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారని, కాళోజీ జయంతి (సెప్టెంబర్ 9) ని తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ భాషా దినోత్సవం' గా ప్రకటించి గౌరవిస్తోందని, వరంగల్ లోని ఆరోగ్య విశ్వవిద్యాలయానికి' కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం' అని పేరు పెట్టారని, మరణం తర్వాత తన పార్థివ దేహాన్ని కాకతీయ వైద్య కళాశాలకు దానం చేశారని, నవంబర్ 13, 2002 న కాళోజీ తుదిశ్వాస విడిచారని, అన్ని సందర్భాల్లో అసలుసిసలైన తెలంగాణ వాదిగా కాళోజీ జీవించాడని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్వేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి

# అదనపు కలెక్టర్‌కు సర్పంచుల వినతిపత్రం

**ముస్తాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, గ్రామపంచాయతీల పరిపాలనలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఉప సర్పంచులకు ఉన్న చెక్ పవర్‌ను రద్దు చేయాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అందె సుభాష్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల అభివృద్ధి, పరిపాలనలో సర్పంచులపై ఉన్న బాధ్యతలకు అనుగుణంగా వారికి పూర్తి స్థాయిలో అధికారాలు







కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉప సర్పంచులకు ఉన్న చెక్ పవర్ కారణంగా గ్రామపంచాయతీల పరిపాలనలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఉప సర్పంచుల చెక్ పవర్‌ను రద్దు చేసి, గ్రామపంచాయతీల ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పనుల విషయంలో సర్పంచులకు పూర్తి బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్, ముస్తాబాద్ మండలానికి చెందిన గౌరవ సర్పంచులతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# మంథని ఆర్డీవోపై కలెక్టర్ కు కండె పోషం ఫిర్యాదు

**రామగిరి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :**

తమ సమస్యకు పరిష్కారం చూపుతారనే నమ్మకంతో అధికారిని ఆశ్రయించిన తనను అందరి సమక్షంలో దుర్భాషలాడుతూ అవమానించారని రామగిరి మండలం రత్నాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలధ్యక్షుడు కండె పోచం ఆరోపించారు. మేడపల్లి శివారులో రైతుల భూములు, బోరుబావులకు సంబంధించిన నష్టపరిహారం, అలాగే యాదవ, మాదిగ కుల సంఘాలకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు మంథని ఆర్డీవోను కలిసిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. సమస్యలను వివరిస్తున్న క్రమంలో ఆర్డీవో సహనం కోల్పోయి "ఏం పీకుతావు?, "ఇంతకుముందు ఏం పీకావు?" అంటూ తనను కించపరిచారని, తాను ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినని తెలిసినా ఇతరుల సమక్షంలో అవమానకరంగా మాట్లాడటం తీవ్రంగా బాధించిందని పోచం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు వినాల్సిన అధికారుల వద్దే అవమానం ఎదురైతే సామాన్యుడు తన గోడు ఎవరికి చెప్పుకోవాలి? అని ప్రశ్నించారు. తనను అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కండె పోచం కోరారు.



DATE: 09-09-2026

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ పెద్దపల్లి గారికి.

అయ్యా!

విషయం: మంథని RDO గారు నాపై దుర్భాషలాడుతూ నన్ను కించపరిచిన విషయమై.

[illegible]

మొబైల్ : 99510 19102

09 SEP 2026

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ సౌజన్య

**ధర్మారం, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం గోపాల్‌రావుపేటలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. గ్రామ సర్పంచ్ శంకసాని సౌజన్య లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైవరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకుండా గ్రామస్థాయిలో అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భారతస్వామి, పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ పంచాయతీ అధికారి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజాకవి కాళోజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

## వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

### - మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

### - కవిత్వంతో ప్రజా చైతన్యం తెచ్చిన మహనీయుడు కాళోజీ : మున్సిపల్ చైర్మన్

వేములవాడ,సెప్టెంబర్,09:ప్రజాజ్యోతి.

ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తెలంగాణ మట్టిలోని ఆత్మగౌరవాన్ని, ప్రజా సమస్యలను తన కలం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన అక్షరయోధుడని కొనియాడారు. “అన్యాయాన్ని ఎదిరిస్తేనే ప్రజాస్వామ్యానికి అర్థం“ అని నమ్మి, జీవితాంతం ప్రజాపక్షాన నిలబడి పోరాడిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని పేర్కొన్నారు. ఆయన రాసిన ప్రతీ కవిత, ప్రతీ మాట సామాన్య ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చాయని గుర్తుచేశారు. తెలంగాణ భాష, సంస్కృతుల పరిరక్షణకు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షకు కాళోజీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.సామాజిక రుగ్మతలపై సమరం చేస్తూ, అణచివేతకు గురైన వర్గాల గొంతుకగా నిలిచిన ప్రజాకవి కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పునికి పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాళోజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. సమాజంలో మార్పు కోసం కాళోజీ పడ్డ తపన భావితరాలకు ఎల్లప్పుడూ మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, కమిషనర్ లోకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు తుమ్ మధు, తోట రాజు, కొక్కుల బాలకిషన్, కొండ రాజశేఖర్, ఏనుగు జ్యోతి, కోఆప్షన్ కట్కూరి శ్రీనివాస్, పీర్ మహమ్మద్, అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. కా లోజ్ జన్మదిన వేడుకలను బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. ఎంపీడీవో సురేందర్ కుమార్. మండల పరిషత్ సూపర్డెంట్ శ్రీధర్. ఏపీవో మంజుల. జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి .ఎపిఓ మంజుల. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ .మండల పరిషత్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై రోడ్డెక్కిన రైతులు

## ధర్మారంలో బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో..

కొనరావుపేట,సెప్టెంబర్.09(ప్రజాజ్యోతి)



రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రాస్తారోకో చేపట్టారు. రైతులతో కలిసి బీజేపీ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ, రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సాగుకు కనీసం నాలుగు గంటలపాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీ కింద పెండింగ్‌లో ఉన్న 22 ఎకరాల భూసేకరణను వెంటనే పూర్తి చేసి కెనాల్ పనులు ప్రారంభించాలని కోరారు. కెనాల్ పూర్తయితేనే రైతుల పొలాలకు సాగునీరు అందుతుందని తెలిపారు.అదేవిధంగా మండలంలో తీవ్రంగా ఉన్న యూరియా కొరతను వెంటనే నివారించి రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో వార్డు సభ్యుడు గంగుల ప్రశాంత్, మాజీ ఉపసర్పంచ్ పొన్నం పరశురాములు, గంగుల రమేష్, మల్యాల సుమన్, మైలారం రమేష్, బోయిన అభిషేక్, తిరుపతి, బక్కయ్య, రాకేష్, ఎల్లయ్య, విక్రం, రాజ్‌కుమార్‌తో పాటు పలువురు రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### - కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి సీఐటీయూ

### జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



సైదాపూర్: సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి)

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు.సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి, ఆరేపల్లి, గెర్రపల్లి, సోమవారం గ్రామాల్లో పర్యటించిన ఆయన గ్రామపంచాయతీ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లుగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల్లో ఎలాంటి పెంపు లేకపోవడం దారుణమన్నారు. కార్మికుల శ్రమకు తగిన పారితోషికం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, జీవో నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా సదుపాయాలు కల్పించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వారి దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కొప్పుల శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు ములుగురి ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు తంగేళ్లపల్లి రాజమౌళి, కాస్పాక శ్రీనివాస్, కాస్పాక ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక వేడుకల్లో అప్రమత్తంగా ఉండాలి..ఏసీపీ మాధవి
## అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దు..






**వీణవంక, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి )**

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఏసీపీ మాధవి సూచించారు. పండుగ సందర్భంగా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.వినాయక చవితి వేడుకల నేపథ్యంలో వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో, సీఐ వెంకట్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏసీపీ మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు, సర్పంచ్‌లు, గ్రామ ప్రజలకు ఉత్సవాల నిర్వహణ, భద్రతా చర్యలు, నిమజ్జన కార్యక్రమంపై పలు కీలక సూచనలు చేశారు.

### భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి..

వినాయక మండపాల వద్ద నిర్వాహకులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. మండపాల వద్ద విద్యుత్ వైర్లు, విద్యుత్ కనెక్షన్ల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

### ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలి..

వినాయక మండపాల ఏర్పాటు వల్ల ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏసీపీ మాధవి సూచించారు. భక్తులు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా పార్కింగ్, రాకపోకలకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పండుగ సందర్భంగా భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

### నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు..

వినాయక నిమజ్జనం సమయంలో ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఏసీపీ మాధవి కోరారు. ఊరేగింపు సమయంలో యువత అత్యుత్సాహానికి వెళ్లకుండా, ఎలాంటి గొడవలకు అవకాశం ఇవ్వకుండా సంయమనం పాటించాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ప్రజల భద్రతకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని, పోలీసుల సూచనలకు పూర్తిగా సహకరించాలని తెలిపారు.

### శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించాలి..

వినాయక చవితి పండుగ భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీక అని, అందరూ కలిసికట్టుగా శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని ఏసీపీ మాధవి అన్నారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఇతరులకు ఇబ్బంది కలగకుండా పండుగను జరుపుకోవాలని కోరారు.ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, ఏదైనా సమస్య తలెత్తినా లేదా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు, సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, యువత పోలీసులతో సమన్వయం చేసుకుంటే ఉత్సవాలను మరింత సురక్షితంగా నిర్వహించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో వినాయక వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని ఏసీపీ మాధవి పిలుపునిచ్చారు.

# మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్స్‌పై మూడు రోజుల వర్క్‌షాప్

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:**

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో "మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్స్" అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రైమర్ బయోటెక్ రీసెర్చ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ డాక్టర్ రాజేష్ గౌడ్ గాజుల రిసోర్స్ పర్సన్‌గా హాజరై విద్యార్థులకు మాలిక్యులర్ బయాలజీకి సంబంధించిన ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో ఐచీూ ×ంశీశ్రీఞఱశీఅ, ాజ=, ాణూ-ాూ+జు, ాస్త్రుతీశీంవ +వశ్రీ జుశ్రీవష్ఠ్రీతీశీజూష్ట్రశీతీవంఱం తదితర ప్రయోగాత్మక సాంకేతిక విధానాలపై విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తౌడుపునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రయోగాత్మక నైపుణ్యాలు విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా పరిశ్రమలు, పరిశోధనా సంస్థల్లో అవసరమైన ప్రాక్టికల్ నాలెడ్జ్, నైపుణ్యాలు విద్యార్థుల్లో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. విద్యార్థుల సాంకేతిక, పరిశోధనా సామర్థ్యాలను పెంపొందించేందుకు కళాశాల యాజమాన్యం నిరంతరం ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగాధిపతి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ దోనేటి రవీందర్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శ్రీమతి స్రవంతి, అధ్యాపకులు వసంత, అశ్విని, పవిత్ర, దివ్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.అలాగే కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ అడవల్లి నవత, అకౌంట్ ఆఫీసర్ పడాల పవన్ కుమార్ పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో ప్రత్యక్ష శిక్షణ పొందడం ద్వారా మాలిక్యులర్ బయాలజీ సాంకేతికతలపై తమకు విలువైన ప్రాక్టికల్ పరిజ్ఞానం లభించిందని విద్యార్థులు తెలిపారు.




# పోలీస్ స్టేషన్‌లోనే చోరీ.. ఇదెక్కడి నిర్లక్ష్యం!

## - భద్రత కల్పించాల్సిన పోలీసుల వాహనానికే రక్షణ కరువు- వాహనంలోనే తాళం చెవి..

## ఇన్నోవాతో ఉడాయించిన దుండగుడు

## - సీసీటీవీ ఆధారంగా నిందితుడి అరెస్ట్.. వాహనం స్వాధీనం- డ్రైవర్ నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే తమ వాహనానికి రక్షణ కల్పించలేకపోయారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో భద్రంగా ఉండాల్సిన ప్రభుత్వ పెట్రోలింగ్ వాహనం దొంగ చేతికి చిక్కింది.వాహనాన్ని స్టేషన్‌లో పార్క్ చేసి.. తాళం చెవిని మాత్రం వాహనంలోనే వదిలేయడంతో దొంగకు పోలీసులు ఊహించని అవకాశం ఇచ్చినట్లయింది.ఈ ఘటన కరీంనగర్‌లో పోలీసుల నిర్లక్ష్యంపై తీవ్ర చర్చకు దారితీసింది.సెప్టెంబర్ 6న రాత్రి పెట్రోలింగ్ విధులు ముగిసిన అనంతరం ఇన్నోవా క్రిస్టా (టీఎస్-09-పీఏ-3794)ను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిలిపారు.అయితే వాహనానికి తాళం వేసి,తాళం చెవిని భద్రంగా భద్రపరచాల్సిన కనీస జాగ్రత్తను సైతం పాటించలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాహనంలోనే తాళం చెవి ఉండటాన్ని గుర్తించిన మొహమ్మద్ అజాజ్ (28) స్టేషన్ ప్రాంగణంలోకి ప్రవేశించి ఇన్నోవాను అపహరించాడు.పోలీసుల చేతిలో తాళం.. దొంగ చేతిలో ఇన్నోవా అన్నట్టుగా జరిగిన ఈ ఘటన పోలీస్ శాఖలో విధి నిర్వహణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తింది.స్టేషన్ ప్రాంగణంలో ప్రభుత్వ వాహనానికే భద్రత లేకపోతే సాధారణ ప్రజల భద్రత పరిస్థితి ఏమిటన్న చర్చ మొదలైంది.అయితే సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. చోరీకి గురైన సుమారు రూ.13 లక్షల విలువైన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.కుటుంబ కలహాల కారణంగా భార్య దూరంగా వెళ్లిపోవడంతో మానసిక ఒత్తిడికి గురైన అజాజ్ ఈ చోరీకి పాల్పడినట్లు టౌన్ ఏసీపీ వెంకటస్వామి తెలిపారు. మరోవైపు ఈ ఘటనలో పోలీస్ వాహన డ్రైవర్ నిర్లక్ష్యం కూడా వెలుగులోకి వచ్చింది.విధి నిర్వ హణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్రైవర్‌పై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు ప్రారంభించారు.




వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్ 305(బి) కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయ స్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణమే సేఫ్ కాదా? ప్రభుత్వ వాహనానికి తాళం వేయడం కూడా మరిచిపోతే.. భద్రతా వ్యవస్థపై నమ్మకం ఎలా? అన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

# తెలంగాణ భాషా గొప్పతనాన్ని చాటిన కాళోజి

**ధర్మారం, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి న్యూస్):**

ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ధర్మారం మండలం పత్తిపాక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో బుధవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ తెలంగాణ భాషా గొప్పతనాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత ప్రజాకవి కాళోజి నారాయణరావు అని కొనియాడారు.తన రచనలు,కవితల ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించి, తెలంగాణ ఉద్యమానికి భాష ద్వారా ఊపిరిపోసిన మహనీయుడని పేర్కొన్నారు.తెలంగాణ మాండలికం, యాస, సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని తన సాహిత్యంలో ప్రతిబింబించిన కాళోజి ఆశయాలను నేటి తరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ సీపీ గౌష్ ఆలం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్‌లోని రికార్డులు, రిసెప్షన్ కౌంటర్, సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌ను పరిశీలించారు. సిసిటిఎన్ఎస్ ఈ-సాక్ష్య, సమన్వయ వంటి సాంకేతిక పోర్టల్స్ పనితీరును సమీక్షించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, ప్రజలకు సత్వర న్యాయం అందించాలని సిబ్బందికి సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ తనిఖీలో ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై సాంబమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రభుత్వ కార్యాలయాలు వెంటనే నిర్మించాలి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

జమ్మికుంట మండలం నుంచి సుమారు పదేళ్ల క్రితం ఇల్లందకుంటను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ పక్కా ప్రభుత్వ కార్యాలయ భవనాలు నిర్మించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి విమర్శించారు. వెంటనే మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ భవనాలను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.బుధవారం ఇల్లందకుంటలో తిప్పరపోయిన శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడారు. నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా కొత్త మండలాలను ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు.మండల రెవెన్యూ కార్యాలయం టెంపుల్ కళ్యాణ మండపంలో అసౌకర్యాల మధ్య కొనసాగుతోందని, పోలీస్ స్టేషన్ టిటిడి అతిథి గృహంలో నిర్వహించడం బాధాకరమన్నారు. మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు బోధించాల్సిన తరగతి గదులను ప్రభుత్వ కార్యాలయాల కోసం వినియోగించడం సరికాదన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం రైతు వేదికలో నిర్వహించడం కూడా శోచనీయమన్నారు.దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన టిటిడి అతిథి గృహం పోలీస్ స్టేషన్‌గా మారడం విచారకరమన్నారు. నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ఇల్లందకుంట మండల ప్రజల సౌకర్యాల కోసం నూతన ప్రభుత్వ భవనాల నిర్మాణంపై నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. అనేక దఫాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఈటల రాజేందర్ సైతం మండల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు.మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వాసుదేవరెడ్డి కోరారు. 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.



**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలి**

ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను వీధివీధినా, గ్రామగ్రామాన నిర్వహించాలని వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన చారిత్రాత్మక పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.దొరలు, భూస్వాములు, జాగీర్దారులు, జమీందారులకు వ్యతిరేకంగా సాగిన పేద ప్రజల పోరాటం ద్వారా సుమారు 10 లక్షల ఎకరాల భూమి పేదల పరమైందన్నారు. ఆ పోరాటాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు హిందూముస్లిం ఘర్షణగా చిత్రీకరిస్తూ వక్రీకరిస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ వక్రభాష్యాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ నెల 11న జిల్లా కేంద్రంలో సీపీఎం సీనియర్ నాయకులు, అఖిలభారత రైతు సంఘం ఉపాధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ సారంపెల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజల పక్షాన నిరంతరం ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము, మండల కమిటీ సభ్యులు కొత్తూరి మల్లయ్య, గ్యారంపల్లి సంతోష్, జముఖం వెంకన్న, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి కళాశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి:**

గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రముఖ ప్రజాకవి, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కాళోజి నారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ యాస, భాషలోని మాధుర్యాన్ని తన రచనల ద్వారా ప్రజలకు పరిచయం చేసిన కాళోజి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక ఉద్యమకారుడిగా, ప్రజాకవిగా కాళోజి నారాయణరావు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ సామాజిక చైతన్యాన్ని కలిగించిన మహనీయుడిగా కాళోజి నిలిచిపోయారని కొనియాడారు.తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి చాటిన కాళోజి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా అందుకున్న డా. చిరుమిల్ల అర్చన రాకేష్




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి:**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 85వ కాన్వొకేషన్ వేడుకల్లో న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన డా. చిరుమిల్ల అర్చన రాకేష్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు."సెటిల్మెంట్ ఆఫ్ ల్యాండ్ డిస్ప్యూట్స్ ఇన్ ఏడీఆర్ మెథడ్స్" అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ కుమార్ మొలుగారం, భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డా. కృష్ణ ఎల్లా చేతుల మీదుగా ఆమెకు పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఈసీ సభ్యులు, ప్రొఫెసర్ బాణాపురం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.డా. చిరుమిల్ల అర్చన గతంలో హైకోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సేవలందించారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఆమె తెలంగాణ తొలి టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ సతీమణి.న్యాయశాస్త్రంలో విశిష్ట పరిశోధన పూర్తి చేసి పీహెచ్‌డీ పట్టా అందుకున్న డా. చిరుమిల్ల అర్చనకు పలువురు న్యాయవాదులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### రాజీ మార్గమే రాజమార్గం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**ముస్తాబాద్ సెప్టెంబర్ 9: (ప్రజా జ్యోతి):**



ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు.జాతీయ మెగా లోక్ అదాలత్‌లో భాగంగా రాజీ పడదగిన కేసులకు పరిష్కారం పొందే అవకాశం ఉందని తెలిపారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన వివాదాలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టీ కేసులు తదితర రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు."రాజీ మార్గమే రాజమార్గం" అని పేర్కొన్న ఎస్పీ, చిన్న చిన్న కేసుల విషయంలో కక్షలు పెంచుకుని విలువైన సమయం, డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. న్యాయశాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని కోరారు.రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది కూడా కక్షిదారులకు లోక్ అదాలత్ ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయండి

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లు బుధవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం ప్రసాద్ ను కలిసి గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ ను రద్దు చేయాలని అభివృద్ధికి ఆటంకంగా ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారని సర్పంచులు వినతి పత్రాన్ని అందజేశారు సర్పంచులు అందే సుభాష్ కొండ రమేష్ ఎలగందుల నరసింహులు వెంకటరెడ్డి కల్లూరు బాపురెడ్డి తదితరులు అందజేశారు.



## కోనరావుపేట మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### - అధ్యక్షుడిగా మంచాల వేణు, ఉపాధ్యక్షురాలుగా కోల మమత



**కోనరావుపేట, సెప్టెంబర్ 09. (ప్రజాజ్యోతి)**



కోనరావుపేట మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా జరిగింది.ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా మంచాల వేణు,(గొల్లపల్లి, వట్టిమల్ల కార్యదర్శి), ఉపాధ్యక్షురాలిగా కోల మమత, (మంగళంపల్లి కార్యదర్శి), ప్రధాన కార్యదర్శిగా టి. సాయికృష్ణ, (కోనరావుపేట కార్యదర్శి), కోశాధికారిగా ఎండి మొయినుద్దీన్, (కొలనూరు కార్యదర్శి) ఎన్నికయ్యారు.అలాగే గౌరవ సలహాదారులుగా సయ్యద్ మజీద్,(శివంగలపల్లి కార్యదర్శి), ఎండి ముక్తార్, (భూక్యారెడ్డి తండా కార్యదర్శి)లను ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గ సభ్యులకు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు వేణు తెలిపారు.



## జనని ట్రస్ట్ ద్వారా సర్పంచ్ చేయూత

**గంగాధర సెప్టెంబర్ 09: (ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామానికి చెందిన దోమకొండ రాజయ్య (90) వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల మరణించగా, ఆయన దహన కార్యక్రమాలకు అయిన ఖర్చు డబ్బులను "జనని ట్రస్ట్" ద్వారా సర్పంచ్ దాసరి శంకరయ్య అందజేశారు. అంతేగాక దహన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఉచిత భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. "జననీ ట్రస్ట్" నిర్వాహకులు గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య ఉపసర్పంచ్ ద్వావ బహదూర్ రెడ్డి వార్డ్ సభ్యులు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.



# మండల ఉత్తమ ఉపాధ్యాయ ఆత్మీయ సన్మానం

- ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది
- ఎంపీడీవో సత్తయ్య చారి

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం రోజు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులను 24 మందిని బుధవారం రోజున ప్రత్యేక సమావేశంలో సన్మానించారు ఈ సందర్భంగా మండల విద్య అధికారి కృష్ణ హరి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి సత్తయ్య చారి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని విద్యాబుద్ధులు నేర్పి మహోన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దుతారని వారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సన్మానించారు మండల విద్యాధికారి కృష్ణ హరి మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణతో అంకితభావంతో విద్యాబుద్ధులు అందించితే ప్రతి పౌరుడు ఉత్తమ పౌరుడుగా ఎదుగుతాడని దేశానికి పేరు తీసుకురావడానికి ఉపాధ్యాయ పాత్ర కీలకమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు మండల ఉత్తమ ఉపాధ్యాయులు 24 మందిని సన్మానించారు వారికి మెమెంటో సన్మాన పత్రాన్ని శాల్వాను అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు స్వామి కిష్టారెడ్డి వెంకటరమణ వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు సిఆర్పి మిత్రులు మండల వనరులకు సిబ్బంది పాల్గొన్నారు.



# హరిదాస్ నగర్ లో స్టీల్ బ్యాంకు ఏర్పాటు....

**ప్లాస్టిక్ రహిత సమాజంగా మార్చాలని పౌర సమాజ దృఢ సంకల్పం....**

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం రోజు శివాజీ వివో మహిళా సంఘం వారి సౌజన్యంతో ప్లాస్టిక్ పేపర్స్ గ్లాసులు వాడకుండా గ్రామపంచాయతీ వారికి ఈరోజు 150 ప్లేట్లు గ్లాసులు అందజేశారు. వారు గ్రామంలో ప్లాస్టిక్ రైతు సమాజాన్ని మార్చాలంటే ఉద్దేశంతో శివాజీ గ్రామీకి సంఘం ముందుకు రావడం పట్ల గ్రామ సర్పంచి సిర్రం నాగరాజు వారిని అభినందించాడు. ప్రతి వారు తన వంతు సహాయంగా గ్రామపంచాయతీకి ప్లేట్లు గ్లాసులు అందించినచో ప్లాస్టిక్ రైతు సమాజాన్ని మార్చవచ్చునని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళా సంఘం సభ్యులు కార్యదర్శి రమేష్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# వేములవాడలో ఘనంగా డిజిటల్ కార్డుల పంపిణీ

## పాల్గొన్న చైర్మన్ పుల్కం రాజు

- పేదల ముఖాల్లో చిరునవ్వే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మున్సిపల్ చైర్మన్
- పట్టణంలోని 4, 7, 8, 18 వార్డుల్లో పారదర్శకంగా రేషన్ కార్డుల అందజేత
- వేములవాడ పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయం: చైర్మన్ పుల్కం రాజు హామీ

**వేములవాడ,సెప్టెంబర్,09:ప్రజాజ్యోతి.**



వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామమైన తిప్పాపురంతో పాటు 4, 7, 8 మరియు 18వ వార్డులలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు కార్డులను స్వయంగా అందజేసి, వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తేల్చి చెప్పారు. నిరుపేదల ముఖాల్లో వెల్లివిరిసే ఆనందమే తమ ప్రజాపాలనకు అసలైన ప్రామాణికమని, వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గతంలో చిన్న పనికి కూడా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అటువంటి అవస్థలకు స్వస్తి పలుకుతూ వార్డుల్లోకే వచ్చి అత్యాధునిక డిజిటల్ స్మార్ట్ కార్డులను అత్యంత పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఈ కార్డులు పేదలకు భవిష్యత్తులో అనేక సంక్షేమ ఫలాలను అందించే సాధనంగా ఉపయోగపడతాయని తెలిపారు. వేములవాడ పట్టణంతో పాటు విలీనమైన గ్రామాల సమగ్ర పురోగతికి నిరంతరం శ్రమిస్తానని, ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు ఏ కష్టం వచ్చినా లేదా సమస్యలు ఎదురైనా పరిష్కరించడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, కొండ రాజశేఖర్, తోట రాజు, తుమ్ మధు లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# దళితబంధు నిధులు వెనక్కి వెళ్లలేదు

- కౌశిక్ రెడ్డి దుష్ప్రచారాన్ని దళిత సమాజం గమనిస్తోంది: వొడితల ప్రణవ్

**హుజురాబాద్,సెప్టెంబర్09( ప్రజాజ్యోతి ):**



దళితబంధు లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్న రూ.50 కోట్ల నిధులను ప్రభుత్వం వెనక్కి తీసుకుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లిన డబ్బుల్లో ఒక్క రూపాయి కూడా వెనక్కి వెళ్లలేదని ఆయన స్పష్టం చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. దళితబంధు నిధులు వెనక్కి తీసుకున్నట్లు కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను నిరూపించాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని నిరూపించలేకపోతే రాజీనామా చేసి, దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం దళితులను ఉపయోగించుకోవడం తప్ప, వారి సంక్షేమం గురించి కౌశిక్ రెడ్డి నిజంగా ఆలోచించలేదని ప్రణవ్ ఆరోపించారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో దళితబంధు నిధులను ఎందుకు పూర్తిస్థాయిలో విడుదల చేయలేదని ప్రశ్నించారు. మొదటి నుంచీ బీఆర్ఎస్, కౌశిక్ రెడ్డి దళిత సమాజానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దళితబంధు నిధులను విడుదల చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, అర్హులైన లబ్ధిదారులకు త్వరలో నిధులు విడుదల చేస్తామని ప్రణవ్ తెలిపారు. అబద్ధపు ప్రచారాలతో దళితులను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టించి చదివితే ఉన్నత శిఖరాలు.

## మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.



**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు కష్టించి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. చదువుతో కానిది ఏది లేదని. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ విద్యార్థులకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం రోజున నిర్వహించారు. విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృత కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ .వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. వైస్ చైర్మన్ రాజమల్లు. సర్పంచ్ బంగారు రమేష్. లెక్చరల్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న భవారియా తెగ నిందితుడు అరెస్ట్

## దొంగిలించిన బైక్‌లపై తిరుగుతూ ఒంటరి మహిళలే లక్ష్యం

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి పట్టణంలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్‌లు, ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను పోలీసులు ఛేదించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన భవారియా తెగ నిందితుడు కలిరామ్ (38)ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి పల్సర్ 220 ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు కపిల్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. కలిరామ్ తన స్నేహితుడు కపిల్‌తో కలిసి రైలులో వివిధ ప్రాంతాలకు వచ్చి ముందుగా ఇళ్ల బయట పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలించేవారు. అనంతరం ఆ బైక్‌లపై తిరుగుతూ రోడ్డుపై ఒంటరిగా కనిపించే మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి మెడలోని బంగారు చైన్లు, పుస్తెలతాళ్లు లాక్కొని పరారయ్యేవారు.ఈ క్రమంలో మార్చి 30న పెద్దపల్లి రైల్వే కాలనీలో బైక్‌ను దొంగిలించి బంధంపల్లి వద్ద గుండు నర్సమ్మ మెడలోని రెండు తులాల బంగారు పుస్తెలతాడును, అదే రోజు రాత్రి రామగుండం ఓల్డ్ బజార్‌లో కోల కుసుమ మెడలోని 45 గ్రాముల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లినట్లు పోలీసులు తెలిపారు.అదేవిధంగా మే 29న పెద్దపల్లి బస్టాండ్ వద్ద మరో పల్సర్ బైక్‌ను దొంగిలించి, దానిని బెల్లంపల్లి వద్ద దాచిపెట్టారు. ఆగస్టు 17న మళ్లీ పెద్దపల్లికి వచ్చిన నిందితులు కాలేజీ మైదానం సమీపంలో పల్సర్ బైక్‌ను దొంగిలించి, లక్ష్మీనగర్‌లో నూనె స్వరూప మెడలోని 30 గ్రాముల బంగారు పుస్తెలతాడును తెంపుకుని పరారైనట్లు వెల్లడించారు.సాంకేతిక ఆధారాలతో గుర్తింపువరుస చైన్ స్నాచింగ్‌లకు అడ్డుకట్ట వేసేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల ద్వారా నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించి అక్కడికి వెళ్లి కీలక సమాచారాన్ని సేకరించారు.నిందితులు తిరిగి పెద్దపల్లి వస్తున్నారనే సమాచారంతో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. గతంలో బెల్లంపల్లి వద్ద దాచిన పల్సర్ బైక్‌ను తీసుకుని కలిరామ్ పెద్దపల్లి రైల్వే స్టేషన్‌కు




వచ్చి కపిల్ కోసం వేచి ఉండగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. చైన్ స్నాచింగ్‌లకు సంబంధించిన సొత్తు పరారీలో ఉన్న కపిల్ వద్ద ఉన్నట్లు విచారణలో వెల్లడైనట్లు డీసీపీ తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా పనిచేసిన పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్ఐ కె. నరేష్, సీసీఎస్ ఎస్ఐ ఎం.డి. నసీర్, హెచ్‌సీ కె. సుధాకర్, పీసీలు కె. ప్రభాకర్, కె. విజయ్ కుమార్, బి. ప్రేమ్ సాగర్‌లను డీసీపీ, ఏసీపీ అభినందించారు.

# యువత కాళోజీ స్ఫూర్తిగా తీసుకోవాలి..

## కాలోజీ జయంతి...... తెలుగు భాషా దినోత్సవ....

**ఎల్లారెడ్డిపేట (ప్రజా జ్యోతి)**

ప్రజలకోసం తపించి, ప్రజల చైతన్యం కోసం కలం పట్టి రచనలు చేసిన ప్రజాకవి,మానవతావాది, కాళోజీ నారాయణరావు నేటి విద్యార్థులు, యువత కాళోజీ నారాయణరావు స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి అన్నారు. తేదీ 09-09-2026న జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి గారు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ యాస భాషలో రచనలు చేసారని, తెలంగాణకోసం ఉద్యమించారనీ, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడుగా సేవలందించారనీ, నిత్యం ప్రజలకోసం పరితపించిన మానవతావాది అన్నారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, రచయిత వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు "నాగొడవ", జీవనగీతిక, బాపు బాపు బాపు, కాళోజీ కథలు, తెలంగాణ ఉద్యమ కవితలు రచించారనీ, పద్మ విభూషణ్ అవార్డు పొందారని, తన బాడీని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్కు ఇచ్చారని, సేవా భావం కలిగి ఉన్న గొప్ప మహనీయుడనీ



అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ పద్మావతి గారు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా, నిఖిల్, ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా డీ జే లను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో వినాయక పండగ సందర్భంగా వినాయక మండపాల ముందు అధిక సౌండ్లను ఏర్పాటు చేసి డీ జోలను ప్రదర్శిస్తే శబ్ద కాలుష్యం ఏర్పడుతుంది ప్రజలకు ఇబ్బంది నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అట్టి ప్రయత్నం చేస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన డీజే యూనియన్ వారి కి తెలియజేశారు. డిజె సౌండ్ లో వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నాయని ఈ సందర్భంగా డీజే యజమాన్యానికి హెచ్చరిక చేశారు.



# పట్టు పరిశ్రమ పై అవగాహన సదస్సు సర్పంచ్ ఎలుక ఆంజనేయులు



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రెణికుంటలో మేరా రేషమ్ మేరా అభిమాన్ 2.0 ప్రచారంలో భాగంగా పట్టు పరిశ్రమ పై అవగాహన క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సెరికల్చర్ చేస్తున్న రైతులకు మరింత అవగాహన కల్పించడంతో పాటు కొత్తగా సెరికల్చర్ చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్న రైతులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.ఈ కార్యక్రమాన్ని కేంద్ర సిల్క్ బోర్డు మరియు రాష్ట్ర సెరికల్చర్ శాఖ సంయుక్తంగా నిర్వహించాయి వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత, రెణికుంట గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు,ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 48 మంది రైతులు పాల్గొని, సెరికల్చర్ కార్యకలాపాలపై ఆసక్తిని కనబరిచారు.కేంద్ర సిల్క్ బోర్డు శాస్త్రవేత్త డా.గులాబ్ ఖాన్ రోహెలా సెరికల్చర్‌లోని వివిధ అంశాలైన మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకం, కోకూన్ల ఉత్పత్తి తదితర అంశాలను రైతులకు వివరించారు. సాధారణ వ్యవసాయ పంటలతో పోలిస్తే సెరికల్చర్ ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలను వివరించి, సెరికల్చర్‌ను స్థిరమైన లాభదాయకమైన జీవనోపాధి కార్యకలాపంగా చేపట్టాలని ఆసక్తి ఉన్న రైతులను ప్రోత్సహించారు.

# పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు వచ్చేలా బోధించాలి
- విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**మంథని, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

మంథని మండలంలోని పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాల, భట్టుపల్లి ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల, మల్లారం ఎంపీపీఎస్ పాఠశాల, ఆరెంద జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల, స్వర్ణపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలను బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిపై సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో మంజూరైన అదనపు తరగతి గది నిర్మాణాన్ని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులు కొత్తగా కల్పించిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రతి విద్యార్థికి కనీస విద్యా నైపుణ్యాలు కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు (ఎఫ్‌ఎల్‌ఎన్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థికి కనీసం చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా శ్రద్ధ చూపాలని తెలిపారు. విద్యార్థుల హాజరుపై నిరంతర పర్యవేక్షణ ప్రతి విద్యార్థి ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్నట్లయితే సంబంధిత తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదించి, కారణాలను తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పాఠశాలలో నెలకోసారి తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులకు వివరించి వారి సహకారం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి చిన్నారి పట్ల మనం చూపించే శ్రద్ధ మన బోధనలో విద్యార్థుల అభ్యసనలో స్పష్టంగా కనిపించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.

**- వెంకటాపూర్- ఆరెంద డబుల్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి**

వెంకటాపూర్ నుంచి ఆరెంద వరకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రహదారిపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో ఎంపీడీవో శ్రీజరెడ్డి, ఎంపిఓ షబ్బీర్ పాషా, పిఆర్ ఏఈ జగదీశ్, సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ప్రక్రియ విచారణ తేదీలకు సంబంధించిన వేములవాడ నియోజకవర్గం పోలింగ్ స్టేషన్ వారి షెడ్యూల్ విడుదల చేసిన ఆర్డీఓ కే.ఎస్.బి కుమారి

- సంబంధిత ఓటర్లు తమకు జారీ చేయబడిన నోటీసులో పేర్కొన్న తేది సమయంలో విచారణ కేంద్రంలో తప్పని సరిగా హాజరై సంబంధిత పత్రాలను సమర్పించి ఓటు హక్కు పొందాలని ఆర్డీఓ విజ్ఞప్తి!
- 'సర్ ' ప్రక్రియ పారదర్శకతకు,పటిస్టవంతమునకు,విజయవంతమునకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అఖిలపక్ష సమావేశంలో ఆర్డీఓ విజ్ఞప్తి!కే.ఎస్.బి.కుమారిఆర్డీఓ వేములవాడ

**వేములవాడ,సెప్టెంబర్,09:ప్రజాజ్యోతి.**

ఆర్డీఓ కార్యాలయంలో ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు ఆర్డీఓ కె. ఎస్. బి.కుమారి గారు అఖిలపక్ష నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించి,సమావేశంలో ప్రత్యేక సమగ్ర సవరణ " సర్ " ప్రక్రియ విచారణకు సంబంధించిన వేములవాడ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ వారీగా షెడ్యూల్ ను విడుదల చేసారు.సంబంధిత ఓటర్లకు జారీ చేయబడిన నోటీసులను పరిశీలించి,నోటీసులో పేర్కొన్న తేది, సమయంలో విచారణ కేంద్రంలో తప్పని సరిగా సంబంధిత పత్రాలతో హాజరై,పత్రాలను సమర్పించి అమూల్యమైన ఓటు హక్కును పొందాలని ఓటర్లకు ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.భారత ఎన్నికల కమీషన్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన " సర్ " ప్రక్రియ సంపూర్ణంగా విజయవంతానికి,పారదర్శకతకు, పటిష్టతకు బీఎల్వోలు, బీఎల్ఏ లతో పాటుగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.సమావేశంలో అఖిలపక్ష నేతలు పొలాస నరేందర్,మైలారం రాము, పిన్నింటి హన్మాండ్లు,చింతలకోటి రామస్వామి గౌడ్,ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# శాతానికి పెంచాలి - స్త్రీ నిధి రికవరీని సెప్టెంబర్ నెలాఖరులోగా 90 శాతానికి పెంచాలి

# అర్హులైన సంఘాలకు రుణాల పంపిణీ 100 శాతం జరిగేలా చర్యలు

## - "మన స్త్రీ నిధి" యాప్ వినియోగం తప్పనిసరి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి:**

స్త్రీ నిధి రుణాల రికవరీని సెప్టెంబర్ నెలాఖరులోగా కనీసం 90 శాతానికి పెంచాలని, అర్హులైన స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ 100 శాతం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన స్త్రీ నిధి జిల్లా సమీక్షా సమావేశంలో రుణాల రికవరీ, పంపిణీ, డిజిటల్ సేవలు, జీవనోపాధులు, ఆర్థిక క్రమశిక్షణ తదితర అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాలో 74 శాతంగా ఉన్న రికవరీని నెలాఖరులోగా 90 శాతానికి చేర్చాలని, స్త్రీ నిధి క్రెడిట్ లక్ష్యాన్ని కనీసం 70 శాతానికి పెంచాలని సూచించారు. తుది లక్ష్యంగా రికవరీని 95 శాతానికి, రుణాల పంపిణీని 100 శాతానికి చేర్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### "మన స్త్రీ నిధి" యాప్ తప్పనిసరి

స్త్రీ నిధి లావాదేవీల్లో పారదర్శకత, వేగవంతమైన సమాచార నిర్వహణ కోసం అన్ని స్థాయిల్లో "మన స్త్రీ నిధి" యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. రికవరీ, నగదు బదిలీ ప్రక్రియలు 100 శాతం డిజిటల్ విధానంలో జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### జీరో రికవరీ సంఘాలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో జీరో రికవరీ ఉన్న స్వయం సహాయక సంఘాల సంఖ్యను సున్నాకు తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రికవరీలో వెనుకబడిన సంఘాలను గుర్తించి, క్షేత్రస్థాయిలో వారి సమస్యలను పరిష్కరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రుణాలు సకాలంలో చెల్లించేలా సభ్యులకు ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన కల్పించాలన్నారు.

### అవకతవకలకు పాల్పడే ఖాతాలపై చర్యలు

స్త్రీ నిధి కార్యకలాపాల్లో అవకతవకలకు పాల్పడే ఖాతాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, నిబంధనలకు




విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని సంఘాలపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు.

జూలపల్లి, ఎలిగేడు, పాలకుర్తి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్ మండలాల్లో రికవరీ పనితీరును మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరుస్తున్న క్లస్టర్లను గుర్తించి, వాటికి ప్రత్యేక లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

### మహిళలకు సుస్థిర జీవనోపాధులు

మహిళల ఆర్థిక సాధికారతకు స్త్రీ నిధి రుణాలను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల జీవనోపాధి కార్యక్రమాలకు స్త్రీ నిధి రుణాలను అనుసంధానం చేసి, అర్హులైన మహిళా సంఘాలకు రుణాలు అందేలా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ కాలిందిని, సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి అధికారులు, సిబ్బంది, జిల్లా సమాఖ్య ఓబీలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలతో బ్రతుకు చిత్తు చేసుకోకూడదు

## - మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

**ముత్తారం సెప్టెంబర్,09 (ప్రజా జ్యోతి)**

మండలంలోని లక్కారం గ్రామంలో బుధవారం రోజు మంథని సీఐ పర్యవేక్షణలో ముత్తారం, ఎస్సై రవీందర్ రామగిరి ఎస్సై శ్రీనివాస్ కలిసి కలిసి లక్కారం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు మరియు వాటి నివారణ, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో వాహన తనిఖీలు నిర్వహించి, 62 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగింది. వాహనదారులు తప్పనిసరిగా సరైన వాహన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించడం జరిగింది. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజలు సరైన సమాచారం అందించి సర్వేకు సహకరించాలి

## - మంథనిలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

## - గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్

**మంథని, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) -2026లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని పట్టణంలో సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో శ్రీజ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ శారదలను బుధవారం కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులతో పాటు జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా నమోదు చేస్తామని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, మంథని ఎంపీఎస్ఓ సంధ్యారాణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**చొప్పదండి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):**

ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 62 మంది లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ,ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న ఎంతోమంది నిరుపేదలకు ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం తక్షణ ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకంగా ఆన్‌లైన్ విధానం ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా సాయం అందుతోందని ఆయన చెప్పారు. అనారోగ్యానికి గురైన వారికి ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయం పట్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మేడిపల్లి సత్యంకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస



గంగయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,మున్సిపల్ కౌన్సిలర్ లు, గుర్రం రాజేందర్ రెడ్డి, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, ఓలుగోతుల సురేష్,కొలిమి కుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి,నాయకులు ఎన్నం మనోహర్ ,బద్దెనపల్లి సతీష్,గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్,పెరుమాండ్ల రవీందర్ ,ఈర్ల స్వామి,జక్కుల అనిల్ కుమార్,పెద్ది రాజేందర్, గోస్కుల కొమురెల్లి పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కాంగ్రెస్ ప్రజాపాలన చేస్తున్న మర్యాద ఇదేనా..

- కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు చావు డబ్బులతో నిరసన తెలుపడమా..
- వేయి చావు డబ్బులతో నిరసన కార్యక్రమాన్ని ఖండించిన మాజీ ఎంపీపీ. వత్తె చంద్రమౌళి..

**ముత్తారం సెప్టెంబర్ ,09 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషిచేసిన తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఫామ్ హౌస్ ను చావు డప్పులతో నిరసన తెలిపే కార్యక్రమాన్ని ఖండించిన మాజీ ఎంపీపీ హత్య చంద్రమౌళి.. ఇటీవల అసెంబ్లీ దగ్గర జరిగిన సంఘటనపై కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావు డబ్బులతో నిరసన కార్యక్రమం అంటే చావు కోరుకోవడమే అర్థమని ఈ కార్యక్రమం తెలంగాణ మొత్తానికి  సిగ్గుచేటని ముత్తారం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు ఆమరణ నిరాహార దీక్షలు చేసి స్వరాష్ట్రశీ ఏర్పడ్డాక తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు, రైతులకు, లబ్ధి చేకూర్చారాణి  ఆయన గుర్తు చేశారు. కెసిఆర్ ఫామ్ హౌస్ ముట్టడికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు మాజీ సీఎం సావు కోరుకోవడం మరియు చావు డప్పు కొట్టడం సిగ్గుచేటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించకుంటే కాంగ్రెస్ నాయకులకు ఇన్ని పదవులు ఉండేవా అని ప్రశ్నించారు. గత ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు మన తెలంగాణకు మంత్రివర్గంలో ఎన్ని పదవలు, వాటాలలోఅవమానీయమైన గుర్తింపులు కలిగాయో నాడు కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.

# విగ్రహాల తరలింపులో నిర్వాహకుల ముప్పు తిప్పలు

- కష్టాలు ఎదురైనా కదిలొస్తున్న గణనాథులు: వాహనదారుల ఇబ్బందులు

**వేములవాడ,సెప్టెంబర్,09:ప్రజాజ్యోతి.**

వినాయక చతుర్థి పండగను పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందడి నెలకొంది. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పోటీపడి భారీ ఎత్తున గణపతి విగ్రహాలను పట్టణానికి తీసుకువస్తున్నారు. అయితే, భారీ పరిమాణంలో ఉన్న గణనాథుల విగ్రహాలను మండపాలకు తరలించే క్రమంలో నిర్వాహకులు తీవ్ర ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. పట్టణంలోని ప్రధాన రహదారుల్లో అడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లు, భారీ వృక్షాల కొమ్మలు విగ్రహాల ప్రయాణానికి తీవ్ర ప్రతిబంధకంగా మారాయి. వైర్లను, చెట్ల కొమ్మలను కర్రల సహాయంతో పైకి నెట్టుకుంటూ విగ్రహాల వాహనాలను ముందుకు కదిలించాల్సి రావడంతో గంటల తరబడి సమయం పడుతోంది. దీనివల్ల పట్టణంలో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా, విద్యుత్ తీగలు దాటుకుంటూ, కష్టపడి స్వామివారిని మండపాలకు తరలించడంలోనే స్వామివారి కృప ఉందని భావిస్తూ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో విగ్రహాలను తరలిస్తున్నారు. పట్టణంలో భారీ విగ్రహాల రాకతో వీధులన్నీ శోభాయమానంగా మారగా, విద్యుత్ శాఖ అధికారులు కుడా వైర్ల సమస్య తలెత్తకుండా కరెంటు షిఫ్టింగ్ చేస్తూ సహకరిస్తున్నారు.





# ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన కాకతీయ విద్యార్థులకు సన్మానం

**హుజురాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**





హుజురాబాద్ కాకతీయ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినులు రుబియా ఫాతిమా, నాగ విశిష్టలు మొదటి ప్రయత్నంలోనే నీట్-2026లో మంచి ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్ సీట్లు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం రెండేళ్ల ఇంటర్ విద్యతోనే రాష్ట్రస్థాయిలో మంచి మార్కులు సాధించడంతో పాటు, ఎలాంటి లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు వెళ్లకుండా కళాశాలలో అధ్యాపకులు అందించిన విద్యతోనే నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించడం హుజురాబాద్ డివిజన్‌కు గర్వకారణమన్నారు.రుబియా ఫాతిమా జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించగా, నాగ విశిష్ట వరంగల్‌లోని ఫాతిమా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కళాశాల యాజమాన్యం పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించింది. నీట్-2026లో మంచి ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు పొందిన రుబియా ఫాతిమాను కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె తండ్రి మాట్లాడుతూ.. తన కుమార్తె ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. రుబియా ఫాతిమా భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రాజేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి ,అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

కాలువ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ. 17 మంది ఉపాధ్యాయుల ను. శాలువాలతో బుధవారం రోజున. మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన సమావేశంలోఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. తహసిల్దార్ రాపల్లి రాముడు. ఎంపీడీవో సురేంద్ర కుమార్. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేణ సదయ్య. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బంగారి రమేష్. నాతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో కాళోజీ జయంతి

**చొప్పదండి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో కాలోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాలోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం గురించి రచించిన రచనల గురించి విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ యాసకు గొప్ప ప్రాధాన్యతనిచ్చి భాష కవిత్వ రచనలు చేశాడని, ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు ఎన్నో రచనలు చేసి, తెలంగాణ ప్రజలను చైతన్యవంతులను చేశాడని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గట్టు శ్రీవాణి, సంగనభట్ల సురేందర్, సముద్రాల అంజయ్య, మాధవరపు శారద, సుంకే ఉమాదేవి, బండిపెల్లి మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, సి ఆర్ పి సురేందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పదోన్నతిపై వెళ్తున్న మున్సిపల్ అధికారిణి మాలతికి ఆత్మీయ వీడ్కోలు

- ప్రజాసేవలో ప్రతిభ చాటాలి: వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- ఉద్యోగులకు పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి: మున్సిపల్ పాలకవర్గం
- వేములవాడ సీనియర్ అసిస్టెంట్ మాలతికి మేనేజర్గా ప్రమోషన్.. చొప్పదండికి బదిలీ





**వేములవాడ,సెప్టెంబర్,09:ప్రజాజ్యోతి.**

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ మేనేజర్గా పదోన్నతి పొంది, బదిలీపై చొప్పదండి మున్సిపాలిటీకి వెళ్తున్న మాలతికి పాలకవర్గం, అధికారులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బంది ఆమెను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... వేములవాడ మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్గా మాలతి అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. విధి నిర్వహణలో నిబద్ధత, కష్టపడే తత్వంతో అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారని ప్రశంసించారు. ఉద్యోగ రీత్యా పదోన్నతులు రావడం సహజమని, ప్రమోషన్ అనేది బాధ్యతను మరింత పెంచుతుందని పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించబోతున్న చొప్పదండి మున్సిపాలిటీలో కూడా మేనేజర్గా తనదైన ముద్ర వేసి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చైర్మన్ పుల్కం రాజు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గానికి, అధికారులకు మధ్య వంతెనలా వ్యవహరిస్తూ అందరి ప్రశంసలు పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కష్టాలు..ఎస్ఈ తనిఖీ

## - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..విజయేందర్ రెడ్డి

**చిగురుమామిడి/సెప్టెంబర్ 09, ప్రజా జ్యోతి,**

సాంకేతిక లోపం వల్లే చిగురు మామిడి మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) ఎ. విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు.స్థానిక 33/11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో పలుమార్లు విద్యుత్ నిలిచిపోవడంతో ఆగ్రహించిన రైతులు సబ్స్టేషన్ను ముట్టడించారు. ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తూ వివరణ ఇచ్చారు.సబ్స్టేషన్లోని సుందరగిరి 11 కేవీ ఫీడర్ బ్రేకర్ లింబ్ పేలిపోవడం వల్లనే తరచూ విద్యుత్ నిలిచిపోయిందని ఎస్ఈ తెలిపారు. మంగళవారం (సెప్టెంబర్ 08) రోజున నూతన లింబ్ అమర్చే ప్రక్రియలో భాగంగా లైన్ క్లియరెన్స్ తీసుకోవడం వల్ల కొంత సమయం సరఫరా ఆగిపోయిందన్నారు.సాంకేతిక లోపాన్ని పూర్తిగా సరిదిద్దిన అనంతరం వ్యవసాయ రంగానికి యథావిధిగా 3-ఫేస్ విద్యుత్ను పునరుద్ధరించినట్లు వెల్లడించారు.బుధవారం ఎస్ఈ విజయేందర్ రెడ్డి చిగురుమామిడి సబ్స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిని మందలించారు.భవిష్యత్తులో ఇలాంటి




ఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరించారు.విద్యుత్ అంతరాయాలు కలగకుండా ముందస్తు నిర్వహణ (ప్రివెంటివ్ మెయింటెనెన్స్) చర్యలు తీసుకోవాలని ఏఈ, ఏడీఈ, ఎంఆర్టీ డీఈలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీలో ఎస్ఈతో పాటు డీఈ (టెక్నికల్) ఉపేందర్, డీఈ (ఆపరేషన్) తిరుపతి, డీఈ (ఎంఆర్టీ) చంద్రమౌళి, ఏడీఈ నరేందర్, ఏఈ అన్వేష్, మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేద పండితుల కుటుంబాన్ని పరామర్శించిన వొడితల ప్రణవ్

**వీణవంక, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి )**

ప్రముఖ వేద పండితులు గూఢ జగదీశ్వర శర్మ కుమార్తె ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బుధవారం వీణవంక మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించిన వొడితల ప్రణవ్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆప్తురాలిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రణవ్ వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ విద్యకు వన్నె తెస్తున్న గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,

## నాణ్యమైన బోధనతో జాతీయ స్థాయిలో గుర్తింపు,- సాన రామకృష్ణా రెడ్డి

**ఎండపల్లి, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి,**

ప్రభుత్వ విద్యా వ్యవస్థకు గుల్లకోట ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా నిలుస్తోందని సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల విలువైన రంగురంగుల టీషర్ట్లను ఆయన ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దాతల సహకారంతో మారుమూల గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలను అభివృద్ధి చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం ఇతర ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

గుల్లకోట ప్రాథమిక పాఠశాల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ



అవార్డు పొందిన మాలతితో పాటు ఎండపల్లి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ప్రశాంత్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, నరేష్ కుమార్, కృష్ణారెడ్డి, శ్రీలత, పూర్వ ప్రాథమిక శిక్షకురాలు శిరీష, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధర్మారం పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్ పంపిణీ

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**


ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యూనిఫామ్‌లు, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్ అందజేశారు.విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ రెడ్డి సూచించారు. విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్ అందిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉప సర్పంచ్ గణేష్, పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చెక్ బౌన్స్ కేసులో సయ్యద్ హనీఫ్‌కు ఏడాది జైలు

## - రూ.12 లక్షల పరిహారం చెల్లించాలని కోరుట్ల కోర్టు ఆదేశం

**కోరుట్ల, సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి**



చెక్ బౌన్స్ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు సయ్యద్ హనీఫ్‌కు ఏడాది సాధారణ జైలు శిక్షతో పాటు రూ.12,00,500 జరిమానా విధిస్తూ కోరుట్ల ప్రిన్సిపల్ జూనియర్ జుడీష్యల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ (మున్సిఫ్ మేజిస్ట్రేట్) కోర్టు న్యాయమూర్తి కె. పావని తీర్పు వెలువరించారు.

**- రూ.7.60 లక్షలు చేబదులుగా తీసుకున్న నిందితుడు**

కోరుట్ల పట్టణానికి చెందిన ద్యావనపల్లి మహేష్ వద్ద నుంచి అదే పట్టణానికి చెందిన సయ్యద్ హనీఫ్ 2017లో రూ.7,60,000 చేబదులుగా తీసుకున్నాడు. మూడు నెలల్లోగా నగదును తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చినప్పటికీ గడువు ముగిసినా డబ్బులు చెల్లించలేదు.అనంతరం మహేష్‌కు ఇచ్చిన చెక్ బౌన్స్ కావడంతో, మహేష్ తరఫు న్యాయవాది కడకుంట్ల సదాశివరాజు ద్వారా 2017లో కోరుట్ల న్యాయస్థానంలో సి.సి. నంబర్ 444/2017 కింద ప్రైవేట్ ఫిర్యాదు దాఖలైంది.

**- నేరం రుజువు.. ఏడాది జైలు**

కేసును పూర్తిగా విచారించిన న్యాయస్థానం నిందితుడు సయ్యద్ హనీఫ్ నేరానికి పాల్పడినట్లు నిర్ధారించింది. దీంతో ఆయనకు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ.12,00,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కె. పావని తీర్పు ఇచ్చారు.

**- ఫిర్యాదిదారుడికి రూ.12 లక్షల నష్టపరిహారం**

జరిమానా మొత్తంలో రూ.12,00,000ను సిఆర్పిసి. సెక్షన్ 357(3) కింద ఫిర్యాదిదారు ద్యావనపల్లి మహేష్‌కు నష్టపరిహారంగా చెల్లించాలని, మిగిలిన రూ.500ను ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

**- జరిమానా చెల్లించకపోతే అదనంగా 3 నెలల జైలు**

జరిమానా మొత్తాన్ని చెల్లించడంలో నిందితుడు విఫలమైతే అదనంగా మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో స్పష్టం చేశారు.

# క్రీడలతోనే శారీరక దారుఢ్యం ,ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం,

## మండల విద్యాధికారి, సముద్రాల హరికృష్ణ,



**ఎండపల్లి, సెప్టెంబరు 9 , ప్రజా జ్యోతి**

ఎండపల్లి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల విద్యాధికారి, ఎస్‌జీఎఫ్ చైర్మన్ సముద్రాల హరికృష్ణ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు చరవాణి వినియోగం, ఎక్కువ సమయం స్క్రీన్ చూడటానికి అలవాటు పడుతున్నారని తెలిపారు. దీంతో ఆరుబయట ఆటలు, శారీరక శ్రమకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ కనీసం అరగంటైనా క్రీడలకు సమయం కేటాయించి శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.మండలంలోని బాలికలకు అండర్14, అండర్17 విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి పాఠశాలల సముదాయ సహాయ కార్యదర్శి, ఎండపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, ఎండపల్లి పంచాయతీ కార్యదర్శి కొమురయ్య, గోడిసెలపేట స్కూల్ అసిస్టెంట్ (హిందీ) కిషోర్‌తో పాటు మండలంలోని పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనసన్మానం

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)**

కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న ఎస్. రాజెష్ ను ఘనంగా సన్మానించారు.కల్లూరు గ్రామ సర్పంచ్ చిట్నేని లతరమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఎస్. రాజేష్ ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిట్నేని లతరమేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ, విద్యా రంగంలో విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులను ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఎస్. రాజేష్ కు అవార్డు రావడం కల్లూరు గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ స్వామి, వార్డు సభ్యులు శ్రీధర్,జగన్, గంగాధర్ , ప్రధాన ఉపాధ్యాయులు నరహరి , గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీరాముల సరిత, కారోబార్ అచ్చ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యతతో.. డిజిటల్ చైతన్యం

**కొడిమ్యాల, సెప్టెంబర్ 9,(ప్రజాజ్యోతి):**

మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కొడిమ్యాల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నేరెళ్ల మహేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బ్యాంకు మేనేజర్ రజిత, అసిస్టెంట్ మేనేజర్ సంపత్, స్టాఫ్ అసిస్టెంట్ రాహుల్ పాల్గొని బ్యాంకు సేవలు, డిజిటల్ లావాదేవీలపై రైతులు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ ఈరు శంకరయ్య, కార్యదర్శి వొద్నాల గంగాధర్,ఎండి కుర్షిద్ అహ్మద్‌తో పాటు రైతులు, గ్రామ ప్రముఖులు, సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.






# మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు విజయవంతం చేయాలి

## - శాంతి కమిటీ సమావేశంలో డీఎస్పీ రాములు

## - మత పెద్దలు, ప్రజలు పోలీసులకు సహకరించాలి:

## - కోరుట్ల సీఐ కే లక్ష్మీనారాయణ














**కోరుట్ల, సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి**

రాబోయే గణేష్ ఉత్సవాలను కోరుట్ల పట్టణంలో శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు, ప్రముఖులతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ రాములు పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు ప్రజలందరి సహకారంతో ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగల సమయంలో చిన్నపాటి అపోహలు, వదంతులకు కూడా అవకాశం ఇవ్వకుండా ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ఇతర మతాల ప్రార్థనలు, కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### - మత సామరస్యాన్ని కాపాడాలి

కోరుట్ల సీఐ కే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పట్టణంలో అన్ని మతాల ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. అదే స్ఫూర్తిని గణేష్ ఉత్సవాల సమయంలోనూ కొనసాగించాలని కోరారు. గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, సమస్యలను స్వయంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే పోస్టులు, వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.

### - పోలీసుల సూచనలు పాటించాలి

గణేష్ మండపాల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యాలు, ఊరేగింపులు, శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ తదితర అంశాల్లో ప్రభుత్వం, పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను పాటించాలని సీఐ తెలిపారు. ఉత్సవ కమిటీలు ముందుగానే పోలీసులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు సమావేశంలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. కోరుట్ల పట్టణంలో మత సామరస్యం, శాంతి భద్రతలను కాపాడేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు, ఉత్సవ కమిటీలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సై శ్యామ్ రాజ్ మాట్లాడుతూ.. పండుగలను ఆనందంగా నిర్వహించుకోవడంతో పాటు ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసుల సూచనలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ శాంతి కమిటీ సమావేశంలో పోలీస్ అధికారులు, ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# కాయ్ రాజా కాయ్

## - కొండగట్టులో వెలుస్తున్న బెట్టింగ్ స్టాళ్లు
## - అంజన్న భక్తుల జేబులు గుల్ల
## - పోలీసుల పర్యవేక్షణ కరువు



**మల్యాల,సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:**

కొండగట్టు అంజన్నను దర్శించుకోవడానికి వచ్చిన అమాయకపు భక్తులే టార్గెట్ గా కొందరు కేటుగాళ్లు బెట్టింగ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. "కాయ్ రాజా కాయ్" అంటూ డబుల్ ధమాకా ఆఫర్లు పెడుతూ అమాయకు ప్రజలను మభ్యపెడుతున్నారు. వెయ్యి పెడితే వెయ్యి ఇస్తామంటూ చెప్పడంతో అంజన్నను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి వెళ్లి విఫలమవుతున్నారు. 8 మంది ముఠాగా ఏర్పడి ఆడించేవారు కొందరైతే అందులో ఆకర్షించే వారు కొందరు నిఘా పెట్టేవారు కొందరుగా ఉండి ఈ ఆటను కొనసాగిస్తున్నారు. వీరి ఆటకు ఆకర్షితులైన అంజన్న భక్తుల జేబులు గుల్ల అవ్వక తప్పడం లేదు. కొండగట్టు బస్టాండ్ సమీపంలోని వైన్స్ ప్రక్కన బెట్టింగ్ స్టాళ్లను ఏర్పాటు చేసి పెద్ద తతంగం నడిపిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అంజన్న దర్శనానికి వచ్చిన భక్తులు ఖర్చు పెట్టుకోవడానికి తీసుకువచ్చిన ధనాన్ని మొత్తం ఈ ఆటలో పోగొట్టుకొని బోరు నా విలపించిన దృశ్యాలు కోకొల్లలు. కొండగట్టు దిగువ ప్రాంతంలో వివిధ రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అంజన్న భక్తులు వనభోజనాలు చేస్తూ ఉంటారు. మద్యం సేవించి గొడవపడిన ఘటనలు, అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకునేందుకు గతంలో ప్రత్యేక బ్లూ కోర్ట్ సిబ్బందిని పురమాయించిన, ప్రస్తుతం కొండగట్టు దిగువ ప్రాంతంలో పోలీసుల పర్యవేక్షణ కరువైందన్న వాదనలు స్థానికులు వినిపిస్తున్నారు. ప్రభుత్వ నిషేధిత బెట్టింగ్ స్టాళ్లను ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై రెక్కీ నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అలాగే అసంఘిక కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొండగట్టు దిగువ ప్రాంతంపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని వారు కోరుతున్నారు.

# టీజీఎంఎస్ మల్లాపూర్‌లో ఘనంగా ఇంటర్ విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ

**మల్లాపూర్: 09 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

స్థానిక టీజీఎంఎస్ మల్లాపూర్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన 'ఫ్రెషర్స్ పార్టీ' అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, ఘనంగా జరిగింది. కళాశాలలో కొత్తగా అడుగుపెట్టిన జూనియర్ విద్యార్థులకు సీనియర్లు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లో చురుకుగా పాల్గొని సందడి చేశారు. విద్యార్థుల ఉత్సాహం నడుమ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యాభ్యాసంలో పాటించాల్సిన మెళకువలు, భవిష్యత్తుకు అవసరమైన విలువైన మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. భూమేష్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ.."విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ అనేది అత్యంత కీలకమైనది. ఈ రెండు సంవత్సరాల కాలమే మీ ఉజ్వల భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. కాబట్టి ప్రతి విద్యార్థి తమ సమయాన్ని



ఏమాత్రం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, మీ లక్ష్యాలను సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలి" అని సూచించారు.అనంతరం కొత్తగా చేరిన జూనియర్ విద్యార్థుల ఇంటర్మీడియట్ విద్యా ప్రయాణం విజయవంతంగా సాగాలని, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సీనియర్, జూనియర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్సర్ ప్రియులకు గుడ్‌న్యూస్

## - నూతన ద్విచక్ర వాహనాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్, సీఐ- వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వాహనాలు అందుబాటులోకి కనకప్రియ మోటార్స్



**కోరుట్ల, సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని కనకప్రియ మోటార్స్ బజాజ్ షోరూంలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన పల్సర్ ద్విచక్ర వాహనాలను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారాయణ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనకప్రియ మోటార్స్ నిర్వాహకులు మచ్చ రాము ఎప్పటికప్పుడు నూతన అందుబాటులో వచ్చిన ద్విచక్ర వాహనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతున్నారని అన్నారు. ప్రజల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వాహనాలను అందిస్తూ సేవలందిస్తున్న మచ్చ రామును వారు అభినందించారు.నూతన పల్సర్ ద్విచక్ర వాహనాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు నూతన వాహనాల ప్రత్యేకతలను వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, మహమ్మద్ వసీం, టేకుల నరేష్, మహమ్మద్ నయీం, మధు, ఎంచేరి సత్యనారాయణ, చిటివెల్లి రంజిత్, రుద్ర దయానంద్, వాసాల శివకుమార్, బండ్ల రవి, ఆడెపు నరేష్, శ్రీరామ్ ఫైనాన్స్ రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు.. పోలీసులకు పిర్యాదు

**మల్లాపూర్: 09 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌ను కించపరిచేలా ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలు మరియు తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు పోలీసులను ఆశ్రయించాయి.తెలంగాణ రాష్ట్ర సాధకుడు, పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రిపై ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సరికాదని స్థానిక బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఇది కేవలం వ్యక్తిగత దూషణ మాత్రమే కాకుండా, ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని వారు స్పష్టం చేశారు. ఇటువంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని పోలీసు అధికారులకు అందజేసిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు ముద్దం శరత్‌గౌడ్,మ్యాకల సతీష్ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇటిక్యాల సింగిల్విండో చైర్మన్ గా మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్?

**రాయికల్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ సహకార పరపతి సంఘం (సింగిల్విండో) చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే దానిపై గ్రామంలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, రైతులకు అందుబాటులో ఉంటున్న శ్రీనివాస్ గౌడ్ కు ఈసారి చైర్మన్ పదవి దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన వర్గీయులు చెబుతున్నారు. సింగిల్విండో ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాలు అందడంలో కీలక పాత్ర ఉంటుంది. అందుకే ఈ పదవికి అధిక ప్రాధాన్యత ఉంది.మరోవైపు పదవి కోసం మరికొందరు నాయకులు కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే అధిష్టానం ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. నాయకత్వం నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే అధికారిక ప్రకటన వెలువడనుంది.ప్రస్తుతం మండల వ్యాప్తంగా "ఇటిక్యాల చైర్మన్ గా మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్?" అనే చర్చ జోరుగా సాగుతోంది.



## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### - మల్లాపూర్ ఎస్ ఐ అనిల్ సూచన

**మల్లాపూర్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో పోలీసులు శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ ఎస్ఐ ఏ. అనిల్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.మండపాల నిర్వాహకులు పోలీసు, విద్యుత్, గ్రామపంచాయతీ అధికారుల నుంచి నిబంధనల ప్రకారం ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి వేళల్లో కనీసం ఇద్దరు నిర్వాహకులు కాపలాగా ఉండేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదని,బాక్స్ స్పీకర్లను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు.రాత్రి 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ స్పీకర్లు వినియోగించరాదన్నారు.షార్ట్‌సర్క్యూట్‌లను నివారించేందుకు నిపుణులైన ఎలక్ట్రీషియన్లతోనే విద్యుత్ వైరింగ్ పనులు చేయించాలని, అగ్నిప్రమాదాల నివారణకు మండపాల వద్ద నీరు, ఇసుక బకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.నిమజ్జనం రోజున పోలీసులు సూచించిన మార్గాల్లోనే ఊరేగింపును నిర్వహించాలని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వ్యాప్తి చేయడం, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు, వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో మల్లాపూర్ పోలీసు అధికారులు, వివిధ గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.




## కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఫిర్యాదు





**జగిత్యాల రూరల్, సెప్టెంబర్9(ప్రజాజ్యోతి):**

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత, నేరపూరిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే కె. శంకరయ్యపై భారత శిక్షాస్మృతి (ఖ్రాజ) నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దావ సురేశ్, ఫాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, గంగాధర్, సర్పంచులు సురేందర్, రాజేందర్, సీనియర్ నాయకులు పడిగెల గంగారెడ్డి, అంజన్న, మల్లేశం, సాగర్ రావు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు శ్రీరాముల గంగాధర్, చిత్తరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు తిరుపతి, ప్రవీణ్ గౌడ్, గంగారాం, అంజన్న, లక్ష్మణ్ రావు, యూత్ ప్రెసిడెంట్ సన్నీత్ రావు, వేణు, చందు, శ్రీపాల్, మోహన్, షఫీ, మహేష్, యోహాన్, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీలో కాళోజీ జయంతి వేడుకలు

### - ప్రజాకవి కాళోజీ సాహిత్య సేవలు చిరస్మరణీయం

### - కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు





**కోరుట్ల, సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి**

తెలంగాణ ప్రజాకవి, ప్రముఖ తెలుగు రచయిత, సాహితీవేత్త శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానం, వారి సమస్యలు, హక్కులు, సామాజిక చైతన్యాన్ని తన రచనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని కార్యక్రమంలో పాల్గొన్న వారు కొనియాడారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి, ప్రజల ఆకాంక్షలకు తన సాహిత్యం ద్వారా బలమైన స్వరాన్ని అందించిన మహనీయుడిగా కాళోజీని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి వసంత తిరుమల మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల సమస్యలను తన కలం ద్వారా నిర్భయంగా ప్రశ్నించిన కాళోజీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ టి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కాళోజీ సాహిత్యం విశేష పాత్ర పోషించిందన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు ప్రజల పక్షాన నిలిచిన గొప్ప ప్రజాకవిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్, సహాయ ఇంజనీర్, రెవెన్యూ అధికారి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అత్యవసర వేళ రక్తదానం చేసిన పాత్రికేయుడు

## మానవతా దృక్పథంతో స్పందించిన దుమాల ఆనంద్ కుమార్

**మేడిపల్లి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి**

అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న మేడిపల్లికి చెందిన ఓల్పుల పద్మకు రక్తం అవసరం ఏర్పడటంతో కుటుంబ సభ్యులు బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌ను సంప్రదించారు. నరేష్ సూచన మేరకు పాత్రికేయుడు దుమాల ఆనంద్ కుమార్ వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు.రక్తం అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఆనంద్ కుమార్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా తన సేవాభావాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి ఎంతో విలువైన సహాయం అందించవచ్చని తెలిపారు.అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన పాత్రికేయుడు దుమాల ఆనంద్ కుమార్‌ను బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, పద్మ కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం, గ్రామస్థులు అభినందించారు.



# వినాయక విగ్రహాల తయారీ దారులు విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలి

## - విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్





**కోరుట్ల, సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి**

వినాయక విగ్రహాల తయారీ దారులు విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలనివిద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలో వినాయక విగ్రహాలు తయారీ దారుల తో మాట్లాడిన డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు తయారీ దారులు ఖచ్చితంగా విద్యుత్ భద్రతా సూచనలు పాటించాలని, విగ్రహాలు తరలింపులో విద్యుత్ లైన్ల దగ్గర భద్రతా పాటించి, స్థానిక విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, అవసరమైన చోట ఖచ్చితంగా 1912 కు సంప్రదిస్తే అక్కడి అధికారుల నెంబర్లు తెలుపాలని ఆయన సూచించారు. తయారీదారులతో విగ్రహాలు ఎత్తు ఎక్కువ ఉండటం వల్ల ప్రమాదాలు జరిగి ఇబ్బంది పడవద్దని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తక్కువ ఎత్తు లో విగ్రహాలు తయారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు బి. అశోక్, మధుసూదన్, రఘుపతి, శ్యామ్, సిబ్బంది ఉన్నారు.

# సారంగాపూర్‌లో ఘనంగా మండల స్థాయి క్రీడా ఉత్సవాలు ప్రారంభం




**సారంగాపూర్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరాలకు ముఖ్య అతిథులుగా సారంగాపూర్ ఎస్ఐ శ్రీమతి గీత, మండల విద్యాధికారి కిషోర్ మరియు సారంగాపూర్ సర్పంచ్ చేకుట అరుణాశేఖర్ హాజరై, క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని ఇవ్వడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ క్రీడా ఉత్సవాల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల కోసం కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ వంటి పలు ఉత్సాహభరితమైన క్రీడా పోటీలను నిర్వహించారు. ఆటగాళ్లు తమ ప్రతిభతో ప్రేక్షకులను



ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు (పీడీలు) రవీందర్, వేణు, రాము, షాబుద్ధిన్, మంజులతతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక క్రీడాభిమానులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. ఈ క్రీడా ఉత్సవాలు విద్యార్థుల్లో సరికొత్త క్రీడాస్ఫూర్తిని నింపాయి.

# నాచుపల్లి జేఎన్టీయూలో 82 మందికి కొలువులు

## - ప్రాంగణ నియామకాల్లో విద్యార్థుల ఎంపిక

**కొడిమ్యాల,సెప్టెంబర్ 9,(ప్రజాజ్యోతి):**

మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 82 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వెర్టికల్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికల్లో ఆపిల్ కు 68 మంది,బివైడి కి 14 మంది ఎంపికయ్యారు.విద్యార్థులకు రూ.32500 నెల వేతనం లభించనుంది. ఎంపికైన వారు చెన్నైలో విధుల్లో చేరనున్నారు.అలాగే హన్సాన్ టెక్నాలజీస్‌లో ఫుల్‌స్టాక్ డెవలపర్, డేటా మేనేజ్‌మెంట్ పోస్టులకు నలుగురు విద్యార్థినులు టెక్నికల్ రౌండ్‌కు ఎంపికయ్యారు.తుది ఎంపికలో రూ.6.7లక్షల వార్షిక వేతనం లబించనుందని తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా. నర్సింహ అభినందించారు.కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. బి. సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





# గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి : సిఐ రాజకుమార్

**కొడిమ్యాల,సెప్టెంబర్ 9,(ప్రజాజ్యోతి):**

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని మల్యాల సీఐ రాజకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో గణేష్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన శాంతి సమావేశం ఆయన మాట్లాడుతూ.. మండపాల వద్ద క్రమశిక్షణ పాటించాలని, విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊరేగింపుల సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా చూడాలని, డీజేల అధిక శబ్దాన్ని నియంత్రించాలని తెలిపారు.మండపాల వివరాలను పోలీస్ శాఖ సూచించిన ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని చెప్పారు. నిమజ్జనం వరకు మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బలవంతపు చందాలు వసూలు చేయరాదని, మండపాల్లో మద్యం సేవించడం, జూదం వంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కొడిమ్యాల ఎస్సై నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

